**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 16.10.2024** **సమయం 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. **2025-26 మార్కెటింగ్ సీజన్ లో రబీ పంటల కనీస మద్దతు ధరలను పెంచాలని - కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.**

2. **మూడు ఆఫ్రికన్ దేశాల పర్యటనలో భాగంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్జీర్స్ నుండి మౌరిటానియాకు బయలుదేరారు.**

3. **రేపు న్యూఢిల్లీలో జరిగే అంతర్జాతీయ అభిధమ్మ దివస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభిస్తారు.**

4. **బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో భారత్-న్యూజిలాండ్ మధ్య ఈరోజు జరగాల్సిన తొలి క్రికెట్ టెస్టు మొదటి రోజు ఆట వర్షం కారణంగా రద్దయింది.**

## REV CABINET-DECISIONS

**2025-26 మార్కెటింగ్ సీజన్ లో రబీ పంటల కనీస మద్దతు ధరలను పెంచాలని - కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమై తీసుకున్న నిర్ణయాలను సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులకు తెలియజేస్తూ ఆవాలు కనీస మద్దతు ధర క్వింటాల్ కు 3 వందల రూపాయలు పెంచగా, మసూర్ దాల్ కు 275 రూపాయలు, శనగకు 210 రూపాయలు, గోధుమలు 150 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర పెంచినట్లు తెలియజేశారు.**

ఉత్తరప్రదేశ్‌లోని గంగా నదిపై కొత్త రైలు-రోడ్డు వంతెనతో సహా వారణాసి-పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బహుళ-ట్రాకింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ - కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో దాదాపు 10 లక్షల రోజుల పాటు ఉపాధిని కల్పిస్తుంది. ప్రాజెక్టు వ్యయం 2 వేల **642** కోట్ల రూపాయలని, నాలుగేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దార్లకు చెల్లించే కరువు భత్యం డి.ఎ.ను 3 శాతం పెంచాలని కూడా కేంద్ర మంత్రి మండలి నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల 49 లక్షల మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 64 లక్షల మందికి పైగా పింఛన్ దార్లు ప్రయోజనం పొందుతారని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

## DAY PRESIDENT VISIT

మూడు ఆఫ్రికన్ దేశాల పర్యటనలో భాగంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్జీర్స్ నుండి మౌరిటానియాకు బయలుదేరారు. పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ అల్జీరియా ప్రధాన మంత్రి నాదిర్ లార్బౌయి, ఇతర ఉన్నతాధికారులు ద్రౌపది ముర్ముకు ఘనంగా వీడ్కోలు పలికారు. మౌరిటానియాలో ఒక రోజు పర్యటన సందర్భంగా ముర్ము - మౌరిటానియా అధ్యక్షుడు - మొహమ్మద్ ఔల్డ్ ఘజౌని తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహిస్తారు. మౌరిటానియా మంత్రులతో ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరుపుతారు. అక్కడి ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు. అనంతరం రాష్ట్రపతి మూడు దేశాల పర్యటనలో చివరగా మలావికి బయలుదేరుతారు.

### PM MEMBERSHIP:

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక పార్టీ కార్యకర్తగా ప్రారంభించి, క్రియాశీల సభ్యునిగా మారడం గర్వంగా ఉందని సామాజిక మాధ్యమంలో ప్రధానమంత్రి తెలిపారు. క్రియాశీల సభ్యునిగా ఉండాలంటే, ఒక కార్యకర్త ఒకే బూత్‌లో లేదా శాసనసభ స్థానంలో 50 మంది సభ్యులను నమోదు చేసుకోవాలని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

## HIGH COURT:

తెలంగాణలో కొందరు ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ విషయంలో కేంద్ర సిబ్బంది, శిక్షణా శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోజాలమని హైకోర్ట్ స్పష్టం చేసింది. ఆంధ్ర క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారులు క్యాట్ తీర్పుకు వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వు చేస్తూ తక్షణమే తమ విధుల్లో చేరాలని వారిని ఆదేశించింది.

## PM ABHIDHAMMA DIVAS

రేపు న్యూఢిల్లీలో అంతర్జాతీయ అభిధమ్మ దివస్‌ను పాటిస్తారు. బౌద్ధ సమాఖ్య, సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో కలిసి ఈ అభిధమ్మ దివస్‌ను నిర్వహిస్తోంది. అభిధమ్మ దివస్, పాళీ ని ప్రాచీన భాషగా గుర్తించే ఈ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారు. అభిధమ్మ దివస్, పాళీ భాష ప్రాముఖ్యత, బుద్ధ ధర్మం గొప్ప వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ కార్యక్రమంలో వివరిస్తారు. సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రత్యేక ప్రసంగం చేస్తారు. పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా హాజరవుతారు. అభిధమ్మంపై బుద్ధుని బోధనలు వాస్తవానికి పాళీ భాషలో అందుబాటులో ఉన్నందున పాలీని నాలుగు ఇతర భాషలతో పాటు శాస్త్రీయ భాషగా గుర్తించడం ఈ సంవత్సరం అభిధమ్మ దివస్ వేడుకల ప్రాముఖ్యతను పెంచుతుంది.

## FM- VISIT:

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు నుంచి మెక్సికో, అమెరికా దేశాల్లో ప్రకటిస్తారు. రేపటి నుంచి ఈనెల 20వ తేదీ వరకు మెక్సికోలో జరిపే పర్యటనలో భాగంగా ఆర్థిక మంత్రి మెక్సికో సిలికాన్ వాలీ నగరంలో సాంకేతిక నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. మెక్సికో ఆర్థిక మంత్రి తో ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు. మెక్సికన్ పార్లమెంట్

సభ్యులను ఉద్దేశించి ఆమె పార్లమెంటరీ సహకారాన్ని మరింతగా పటిష్టపరిచే విషయం చర్చిస్తారు. మెక్సికో సిటీలో భారత్, మెక్సికో వాణిజ్య పెట్టుబడి శిఖరాగ్ర సదస్సును ఉద్దేశించి ముఖ్య ఉపన్యాసం చేస్తారు. భారతీయ సంతతికి చెందిన వారితో ఆమె ఒక సమావేశం జరుపుతారు. తన పర్యటనలో రెండో భాగంలో ఆర్థిక మంత్రి ఈనెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అమెరికాలో పర్యటిస్తారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాలకు హాజరు కావడంతో పాటు నాలుగవ జి 20 ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశాలకు కూడా నిర్మల సీతారామన్ హాజరవుతారు.

## DAY J&K SWEARING

కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా - నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారు. ఈరోజు శ్రీనగర్‌లోని షేర్-ఎ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో - లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా - ఒమర్ అబ్దుల్లాతో పాటు, మంత్రి మండలి సభ్యులతో ప్రమాణం చేయించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఇతర ఇండి కూటమి నేతలు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒమర్ అబ్దుల్లాకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒమర్ అబ్దుల్లా ప్రజలకు ఉత్తమ సేవలందించడానికి పని చేస్తారన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ పురోగతికి ఒమర్ అబ్దుల్లా తో పాటు ఆయన మంత్రి వర్గంతో - కేంద్రం కలిసి పనిచేస్తుందని మోదీ అన్నారు.

## JAISHANKAR SCO TAKEAWAYS

ఇస్లామాబాద్‌లో ఈరోజు జరిగిన షాంఘై సహకార సంఘం SCO - అగ్రనేతల మండలి సమావేశం ఫలవంతంగా జరిగిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది పత్రాలపై సంతకాలు చేసినట్లు మంత్రి తెలిపారు. SCO చర్చలకు

భారతదేశం సానుకూల, నిర్మాణాత్మక సహకారం అందించిందని జై శంకర్ వివరించారు. ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే ఆలోచనపై సంభాషణను అభివృద్ధి చేయడంతో సహా - **DPI,** డిజిటల్ - **SCO** సహకార కార్యక్రమంలో ఉన్నాయని చెప్పారు.

## REV EVE. CRICKET IND NZ TEST

బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో భారత్-న్యూజిలాండ్ మధ్య ఈరోజు జరగాల్సిన తొలి క్రికెట్ టెస్టు మొదటి రోజు ఆట వర్షం కారణంగా రద్దయింది. బంగ్లాదేశ్‌పై క్లీన్ స్వీప్ **2-0**తో సిరీస్ విజయంతో భారత్ సిరీస్‌లోకి ప్రవేశించగా, శ్రీలంక తో జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్ **2-0** తేడాతో ఓడిపోయింది. ప్రస్తుతం, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో భారత్ అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్ ఆరో స్థానంలో ఉంది.

### BUILDERS:

హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. హైదరాబాద్ లో బిల్డర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే నిర్మాణ రంగం వృద్ధి చెందుతుందని అన్నారు. బిల్డర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలని వారిని కోరారు.